**కథ**

# ఒక డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీ కథ

◆ శ్రీ వి.పి.బి.నాయర్ ◆
ఐ.పి.యస్

**కృష్ణారెడ్డిగారు ఒక డిపార్ట్‌మెంటులో ఉన్నతాధికారిగా పని చేస్తున్నారు. ఆ డిపార్ట్‌మెంటు ఏది? అనే ప్రశ్నకు ఈ కథలో ప్రసక్తి లేదు.**

(పొరపాటుగా కృష్ణారెడ్డి అనే ఒక పెద్ద ఆఫీసరు వుంటే, అతను వచ్చి రచయిత పీకపట్టుకుంటాడేమో!!). ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం టూర్ వేసి, తన డిపార్ట్‌మెంటులో సిబ్బంది బాగా పనిచేస్తున్నారా! లేదా అనే బాధ్యతను చక్కగా నెరవేరుస్తున్న వ్యక్తి ఆయన. ఆయన నిజాయితీపరుడనీ, సమర్థుడనీ, క్రమశిక్షణ విషయంలో చాలా నిష్కర్షగల అధికారి అనీ, ఆంధ్ర రాష్ట్రంలో చాలా మంది ఆయన గురించి చెప్పుకుంటుంటారు. తన విధి నిర్వహణ పరిధిలో, చాలా మంది సిబ్బందికి, ఆయన ఎంతో సహాయం చేసి వున్నారు. దానితో పాటు డిపార్టుమెంటులో పూర్తి బద్ధకస్తులను, అవినీతి పరులను ఇంటికి పంపించడానికి ఏ మాత్రం వెనుకాడలేదు.

కృష్ణారెడ్డిగారి క్రింద విశాఖపట్టణం జిల్లాలో పనిచేస్తున్న ఒక ఆఫీసరు నరసింహయ్య. అతను ఒక జిల్లాస్థాయి అధికారి కావడంవల్ల కృష్ణారెడ్డిగారు ఆయనను చాలా మర్యాదగా చూసేవారు. విశాఖపట్టణం జిల్లా సందర్శించే సందర్భాలలో కృష్ణారెడ్డి గారితో టూర్ చెయ్యడం నరసింహయ్యకు ఉద్యోగ రీత్యా అవసరము. అలాంటి సందర్భాలలో కృష్ణారెడ్డిగారు తన మిత్రుల ఇళ్లకు డిన్నర్‌కు వెళ్లేటప్పుడు నరసింహయ్యను గూడా తీసుకొని వెళ్తుండేవారు. ఒకసారి వారు నరసింహయ్య ఇంటికి వెళ్లడమూ, అక్కడ అల్పాహారము తీసుకోవడము జరిగింది.

నరసింహయ్య పైన కొన్ని ఫిర్యాదులు, ఆరోపణలు రావడంతో కృష్ణారెడ్డిగారు చాలా సార్లు ఆయన్ని హెచ్చరించి, మంచి సలహాలు కూడా ఇచ్చేవారు. కొన్ని లిఖిత తాకీదులు కూడా ఇచ్చారు. కాని నరసింహయ్య తన పద్ధతిని మార్చుకోవడానికి అసలు ప్రయత్నమే చేయలేదు. చివరకు ఒక ఆడిట్ పార్టీ నరసింహయ్య ఆఫీసు, అతని అధీనములోని ఇంకా కొన్ని ఆఫీసులను తనిఖీ చేసి, నరసింహయ్యకు వ్యతిరేకముగా, చాలా ఆరోపణలు వున్నట్టుగా ఒక రిపోర్టు పంపడముతో కృష్ణారెడ్డి గారు అతన్ని సస్పెన్షన్‌లో పెట్టారు. ఇక్కడ నుంచి మన కథ మొదలవుతుంది.

◆◆◆

**ఆయన జిల్లాలో టూర్ చేసే రోజులలో అధికారులనుంచి 'స్కాచ్' మరియు తదనంతర కార్యక్రమాలు మామూలే!**

◆◆◆

డిపార్టుమెంటు ఎంక్వైరికి నియమితుడైన ఆఫీసరు, ఆ ఎంక్వైరీ గురించి ఒక మెమో నరసింహయ్యకు పంపించాడు. దానిపై తన ప్రాథమిక సంజాయిషీగా అతను పంపించిన జవాబులో కృష్ణారెడ్డిగారిపై కొన్ని నీచమైన ఆరోపణలు గూడా చేర్చడం జరిగింది. వారు పరమ తాగుబోతని, స్త్రీలంపటుడని, ఆయన జిల్లాలో టూర్ చేసే రోజులలో జిల్లా అధికారుల నుంచి స్కాచ్ మరియు తదనంతర కార్యక్రమాలు కొనసాగించడం మామూలని, తన శక్తి మేరకు తను కూడా ఆయనను ఆనందం కలుగజేయడానికి ప్రయత్నం చేశానని, కాని దానికి ఖర్చులు విపరీతంగా పెరుగుతూ పోతుంటే ఆయన అడిగినదల్లా ఇవ్వటానికి తనకు తలకు మించిన భారం అయిపోయిందని ఇంక ఏ మాత్రం తను ఇవ్వలేని పరిస్థితి చెప్పేసరికి తనను సస్పెన్షలో పెట్టాడని ఆయన వ్రాసిన ఆరోపణల పరంపరల సారాంశము.

డిపార్ట్‌మెంట్‌ల్ ఎంక్వైరీ మొదలయింది. ఆ శుభ సోమవారం ఉదయం సరిగ్గా 11 గంటలకు కృష్ణారెడ్డిగారు ఎంక్వైరీ ఆఫీసరు ముందు హాజరయినారు. ఉద్యోగ రీత్యా తనకంటే తక్కువ శ్రేణి

అధికారి అయినా ఆ ఎంక్వైరీ ఆఫీసరు ఆయన్ని చూడగానే దిగ్గున లేచి నమస్కరించి కూర్చోమన్నారు. ''సారీ సర్'' తమర్ని నాగదికి పిలిపించడం నాకు చాలా బాధగా వుందని విషణ వదనాన్ని ప్రదర్శించాడు.

''దట్స్ ఆల్ రైట్'' ఇలాంటి ఎన్నో ఎంక్వైరీలకు మేము అటెండ్ అయ్యాం గదా. యు క్యారీ ఆన్ విత్ యువర్ నార్మల్ ప్రోసీజర్. కాని నా స్టేట్ మెంట్ రికార్డు చేసేటప్పుడు ఆ నరసింహయ్య తప్ప ఎవరూ ఈ గదిలో వుండకూడదు. నేను చెప్పేది వేరే ఎవరూ వినకూడదు. ఇందులో కొంచెం తమాషా జరుగబోతుంది'' అని చిరునవ్వుతో కృష్ణారెడ్డి చెప్పారు.

ఆ ఎంక్వైరీ ఆఫీసరు గారి గదిలో, పక్క వున్న నరసింహయ్య పిలిపింపబడ్డాడు. కృష్ణారెడ్డి గారి ముఖంలోకి చూసే ధైర్యము చాలక పోయినా, వారికి అభివాదనము చేయకుండా వుండలేకపోయాడు. మందహాసంతో ''ఏం నరసింహయ్య బావున్నావు గదా!'' అని కృష్ణారెడ్డి గారు అడిగేటప్పుడు ''థాంక్యూ సర్'' అని జవాబు గొణుగుతూ ఇహ ఏం చెయ్యాలా అని తికమకలో పడ్డాడు. ఎంక్వైరీ ఆఫీసరు అతనిని కూర్చోమని చెబితే ''వద్దు సర్. నేను నిలబడే వుంటాను'' అని చెప్పాడు. కాని ఆ ఆఫీసరు మళ్లీ మళ్లీ చెప్పడంతో నరసింహయ్య కుర్చీకి ఆనీ ఆననట్టు ముళ్లమీద కూర్చున్నట్టు కూర్చున్నాడు.

◆◆◆

**నరసింహయ్య కనుగుడ్లు మరింత ముందుకు పొడుచుకొచ్చాయి.**

◆◆◆

ఎంక్వైరీ ఆఫీసరు తన కార్యక్రమం మొదలుపెట్టడానికి సన్నద్ధుడయ్యాడు. ''సర్. మనము స్టార్ట్ చేద్దామా'' అని అడిగాడు. ''ఓకె అయామ్ రెడీ, నా స్టేట్ మెంట్ రికార్డు చేసుకోండి'' అని చెప్పి కృష్ణారెడ్డిగారు గొంతు సవరించుకొని మొదలుపెట్టారు. ముందు తన ఉద్యోగం గురించి క్లుప్తంగా వివరించిన తర్వాత, రెండవ పేరగా ఆయన ఇలా చెప్పారు.

''ఆరోపణలకు గురియైన ఆఫీసరు తన ప్రథమ సంజాయిషీలో నాపైన మోపిన అభియోగము అన్నీ నిజమే''

ఎంక్వైరీ ఆఫీసరుకు రెండు కనుగుడ్లు ముందుకు పొడుచుకొచ్చాయి. నరసింహయ్యకైతే కనుగుడ్లు పొడుచుకు రావడమే కాదు. నోరు కూడా తెరుచుకుపోయింది. వారిద్దరికిద్దరూ తమ చెవుల్ని తామే నమ్మలేక పోయారు. ఎంక్వైరీ ఆఫీసరుతో కృష్ణారెడ్డిగారు ''ఊ! వ్రాసుకోండి. ఇందులో



## కథ

# షేక్ హేండ్



నాలుగు బంగళాలమధ్య ట్రాఫిక్ జామ్ అయ్యిందంటే అది ఖచ్చితంగా జాకీష్రాఫ్ కారణంగానే అయ్యుంటుందని అంటున్నారు. అతను సిగ్నల్ పాయింట్ దగ్గర ఎప్పుడు ఆగినా చుట్టూ వున్న డ్రైవర్లంతా అతనితో షేక్ హేండ్ చేసేందుకు చుట్టుముట్టటం, కొన్ని గంటలపాటు ట్రాఫిక్ స్థంభించిపోవటం ఈ మధ్య బొంబాయిలో మామూలయిపోయింది.

అంత సంభ్రమం పడాల్సింది ఏమీ లేదు''.

ఎంక్వైరీ ఆఫీసరు వారు చెప్పే మాటలు అలాగే వ్రాయటం మొదలు పెట్టారు.

''త్రాగటం అంటే నాకు మహా ఇష్టం. పరస్త్రీ సంపర్కము కూడా నాకు ఇష్టమైనదే. అందుకే నేను టూర్ వెళ్ళేటప్పుడు ఈ రెండు సౌకర్యాలు లభిస్తే మాత్రం వదిలే ప్రశ్న లేదు. ఛాన్స్ దొరికితే నేను ఎంజాయ్ చేస్తాను. కొన్ని జిల్లాలలో ఈ సౌకర్యాలు అసలు లేనే లేవు. ఇలాంటి విషయాలవల్ల ఇబ్బందిలో పడటం బుద్ధి తక్కువతనం కాదా? మంచి సిటీలలో, టౌన్లలో నా మిత్రులుండటం వల్ల అంతా సజావుగా జరిగిపోయింది. మామూలుగా సిబ్బందిని ఇలాంటి విషయాలలో నేను ఇబ్బంది పెట్టను.

కానీ నరసింహయ్య అనే ఈ ఆఫీసరు మొదటినుంచీ నాకు చాలా దగ్గరగా వుండడానికి ప్రయత్నం చేసేవాడు. విశాఖపట్టణం నేను వెళ్ళినప్పుడల్లా నాకు ఎంతో సత్కారం చేసేవారు. మామూలుగా ఈయన నాకు నాణ్యమైన స్కాచ్ ఇస్తూ వుండటం చేత, వేరే మిత్రుల అవసరం కలిగేది కాదు''.

నరసింహయ్య కనుగుడ్లు మరింత ముందుకు పొడుచుకొచ్చాయి. కృష్ణారెడ్డిగారు ఇంకా చెప్పసాగారు.

''ఇలా వుంటుండగా ఒక రోజుతన ఇంటికి రాత్రి భోజనానికి తీసుకెళ్లారు. శ్రీమతి నరసింహయ్య, అతిథి సత్కారములో అందె వేసిన అందమైన ఆడది. ప్రథమ దర్శనంలోనే ఆమె నన్ను ఆకట్టుకుంది. ఆ మహిళామణి స్వహస్తాలతో అద్వితీయమైన ఆ స్కాచ్ కొసరి కొసరి పోసిచ్చింది''.

''అది కరెక్టు కాదు సర్. నా భార్య మద్యం సీసా ఛాయలకైనా పోలేదు. ఆమె పరపురుషులను కన్నెత్తి గూడ చూడని అమాయకురాలండీ'' అని ఏడ్వడం మొదలుపెట్టాడు నరసింహయ్య.

మళ్ళీ కృష్ణారెడ్డి గారి మోమున చిరునవ్వు తొంగి చూసింది. ''ఒక ఎంక్వైరీ ఆఫసరుగా మీరు ఈ అమ్యూజ్డ్ ఆఫీసరును కంట్రోలు చేయడం చాలా అవసరం. నా స్టేట్ మెంట్ రికార్డు చేసేటప్పుడు మధ్యలో ఇతను ఏం చెప్పకూడదు. నన్ను క్రాస్ ఎగ్జామినేషన్ చేయడానికి ఇతనికి పూర్తి అవకాశం తర్వాత వస్తుంది గదా! అప్పుడు ఈయన నన్ను ఇష్టమొచ్చిన ప్రశ్నలు వేయవచ్చు. నా మేన్ స్టేట్ మెంట్ పూర్తయ్యేవరకు ఈయన్ని నిశ్శబ్దంగా వుండమని చెప్పండి''.

''ఇలాంటి ఎంక్వైరీల ప్రొసీజరు మాకు తెలుసు గదా! మీరు అడగవల్సినదంతా క్రాస్ ఎగ్జామినేషన్ టైములో అడగండి'' అని నరసింహయ్యను ఆదేశించి ఎంక్వైరీ ఆఫీసరు కృష్ణారెడ్డి గారితో ''సర్ మీరు కానియ్యండి'' అని చెప్పారు.

శ్రీమతి నరసింహయ్య నాకూ నరసింహయ్యకు గ్లాసులో నింపుతూ తను కూడా ఒక గ్లాసు నింపుకుంది''.

''అయ్యో, అయ్యో, ఇది మరీ అన్యాయం'' అని నరసింహయ్య లబోదిబోమన్నాడు. ఎంక్వైరీ ఆఫీసరు అతణ్ణి తీక్షణముగా చూసి తన చూపుడు వేలును పెదవులకు ఆనించి నిశ్శబ్దంగా వుండమని సౌంజ్ఞ చేశాడు.

''కొద్దిగా తీసుకోవడంతో ఈ నరసింహయ్య గురకలు పెడుతూ నిద్రపోతాడు. పాపం భోజనం కూడా చేయడు. ఆ మొట్ట మొదటి రాత్రీ ఆవిడ నాకు మంచి భోజనం పెట్టి నన్ను పడక గదిలోకి తూలుతూ తీసుకెళ్లింది'' అని కృష్ణారెడ్డి చెప్పకుపోతున్నాడు.

''అయ్యో, ఇంక నేను భరించలేను కావాలంటే మీరు నన్ను చంపండి. నా భార్యను అవమానంపాలు చెయ్యాలంటే అది నా ముందే చెయ్యాలా! నేను బయటకు వెళతాను. తర్వాత మీ ఇష్టమొచ్చినట్లు చెప్పుకోండి. వ్రాసుకోండి'' అని కేకలు పెడుతూ నరసింహయ్య కుర్చిలోంచి లేచాడు.

''యు సిట్ డౌన్ దేర్. ఇది కోర్టు అనే విషయం మీరు మరువకూడదు. ఒక విచారణ జరిగేటప్పుడు అనేక విషయాలు వినవల్సి వస్తుంది. మీరు నిశ్శబ్దంగా కర్చోవడం అవసరం. మీరు చెప్పవల్సిందంతా క్రాస్ ఎగ్జామప్పుడు చెప్పండి కూర్చోండి'' అని ఎంక్వైరీ ఆఫీసరు శాసించడంతో నరసింహయ్య కంటకాసనముకు మంట కూడా చేరినట్టు అరపావు కుర్చీలో ఒదిగి కూర్చున్నాడు.

కృష్ణారెడ్డి చెప్పసాగాడు. ''ఇక్కడ ఆమెను దోషిగా నిరూపించడం నా ఉద్దేశ్యం కాదు. నిజానికి ఆమెను ఈ విషయంలో దోషి అని అనడానికి కూడా వీలులేదు. ఆరాత్రి తర్వాత నేను మళ్లీ ఆ ఇంటికి వెళ్లలేదు. కాని విశాఖపట్టణంలో మకాం చేసినప్పుడల్లా రాత్రి 11 లేక 11.30 గంటలకు ఈ దంపతులు రహస్యంగా నా గదికి వచ్చేవారు.

కుక్క కరిచిన వాడిలాగా నరసింహయ్య పేరిణీ తాండవము చేస్తూ ఆక్రోశించాడు. ''ఇది పచ్చి అబద్దం సార్. తమరింత క్రూరులు కాకూడదు. ఇంక ఏం చెప్పొద్దు. ఏ శిక్షకయినా నేను సిద్ధమే. మీరు నన్నింక చిత్రహింస పెట్టకండి''.

ఈసారి ఎంక్వైరీ ఆఫీసరుకు గర్జించక తప్పలేదు. ''విల్ యు కీప్ క్వైట్ అండ్ కీప్ సిట్టింగ్? యువర్ టర్న్ విల్ కమ్ సూన్''

ఆ గర్జన స్వరం వల్ల కావచ్చు — ముళ్ళమంట, అంతా మరచిపోయి, నరసింహయ్య నిస్సత్తువుగా కుర్చీలో కూలబడిపోయాడు. అతను రొప్పుతూ చెమటలు కారుస్తూ వణికిపోతున్నాడు.

కృష్ణారెడ్డి గారు మళ్లీ చెప్పడం మొదలుపెట్టాడు. ''ఈ నరసింహయ్య పూర్తి పురుషుడు కాదట. శక్తి లేకపోతే మానె, ఆసక్తి కూడా లేదని ఆమె చెప్పింది... ఆమెకున్న ఇద్దరు పిల్లలు కూడా ధర్మసంతానమేనట'' నరసింహయ్య ఒక్కసారిగా బుసకొట్టాడు. అతడు ఒక రౌద్రనరసింహుడిగా మారిపోయాడు. కృష్ణారెడ్డి గారిని ''స్మాష్'' చేయడానికి కుర్చీలోంచి ఒక్క గెంతు గెంతాడు. కృష్ణారెడ్డి తన ఒక్క చేతితో అతన్ని ఆపాడు. ఎంక్వైరీ ఆఫీసరు నరసింహయ్యను ప్రక్కకు నెట్టి, బాగా తిట్టి, ఒక గట్టి వార్నింగిచ్చాడు. అప్పుడు నరసింహయ్య తన జుట్టు మొత్తం పీక్కునే మహా యత్నంలో వున్నాడు. ఒక చిన్న పిల్లాడిలా వెక్కి

వెక్కి ఏడ్చాడు.

ఎంక్వైరీ సాగుతోంది. కృష్ణారెడ్డి గారికి ఇంక చెప్పాల్సిందల్లా ఔద్యోగిక విషయాలు మాత్రమే. నరసింహయ్య మళ్లీ అల్లరి ఏమీ వేయలేదు. అతను ఒక అర్ధబోధావస్థలో వున్నాడు.

"మీరింక ఈసార్‌ని క్రాస్ ఎగ్జామిన్ వేయవమ్మ" అని ఎంక్వైరీ ఆఫీసరు అతనితో బిగ్గరగా చెప్పేటప్పుడు నరసింహయ్య ఈ లోకానికి తిరిగి వచ్చాడు.

"నా కెవర్నీ క్రాస్ చెయ్యాయవలసిన అవసరం లేదు. కాని ఈ సార్ ఇంత దుర్మార్గుడని నేను ఎప్పుడూ అనుకోలేదు"

కృష్ణారెడ్డిగారు సాక్షాత్ కృష్ణపరమాత్మగా ఒక డిప్లొమాటిక్ చిరునవ్వు చిందించాడు.

"నరసింహయ్య నేనొక దుర్మార్గుడనని, మీరు ఇప్పుడనుకుంటున్నారా?"

"సార్ నా గురించి, నా భార్య గురించి ఇంత నీచంగా మాట్లాడిన తర్వాత వెనుకటి రోజుల్లో మీ మీదున్న అభిప్రాయం ఇంకా వుండాలా?"

"అయితే నా గురించి మంచి అభిప్రాయం మీకు ఒకప్పుడు వుండేదన్నమాట. ఆ అభిప్రాయం చెడ్డగా ఎప్పుడు మారింది?"

"తమరు ఈ అశ్లీలాలన్నీ వల్లించేటప్పుడు".

"అయితే ఒక అరగంట క్రిందట వరకూ నేను మంచివాడినే నన్నమాట."

"నిశ్చయంగా! కాని తమ నాలుకపై ఈ పంకిలం ఎలా పుట్టింది?"

"నేను మంచివాడినని, మీకు అభిప్రాయం వుండినప్పుడు గూడా, నా ప్రథమ సంజాయిషీలో నన్ను అంత చెడ్డవాడిగా ఎలా చిత్రించగలిగారు? నా మీద మీరు అంత బురద జల్లినప్పుడు అది నేను ఒప్పుకోవడంలో తప్పేముంది? కాని నన్ను కంపు కొట్టించినప్పుడు మీరు కంపుకొట్టకూడదా!"

"అయ్యో! సారూ! మిమ్మల్ని దూషించాలని నేను ఎప్పుడూ అనుకోలేదు. ఈ సంజాయిషీ ఒక వకీలు మిత్రుడు వ్రాసిచ్చారండీ. ఈ ఛార్జీలోంచి బయటపడటానికి ఇది ఒకటే మార్గమని ఇలా వ్రాసిచ్చాడు".

"నన్ను నీచంగా చిత్రిస్తే మీరు గూడ నీచత్వము పంచుకోవాల్సిందే".

నరసింహయ్య ఒక్క దూకుదూకి కృష్ణారెడ్డి గారికి సాష్టాంగ నమస్కారం చేసి, అతని కాళ్లు గట్టిగా పట్టుకొని బిగ్గరగా ఏడ్వడం మొదలు పెట్టాడు.

"సార్ నాకు ఒక్కసారి క్షమాభిక్ష పెట్టండి. బుద్ధి గడ్డితిని పాడు పనులన్నీ చేశా. అది వాలక ఆ భేతాళం మాటలు విని తమర్ని దూషించడానికి కూడా నేను సిద్ధపడ్డాను. నాకు ఎంత శిక్ష విధించినా అది ఎక్కువకాదు. సార్, నన్ను ఉద్యోగం నుంచి తీసివేయండి. కావాలంటే నన్ను జైలుకు కూడా పంపండి. కాని, నా భార్య గురించి, పిల్లల గురించి తమరు రికార్డు చేయించినవి"

"లే, లే! నరసింహయ్య! ఏడ్వవద్దు. రికార్డు చేసినదంతా చింపేస్తాము. మీ తప్పులు కనీసం ఇప్పటికయినా తెలిసొచ్చాయి గదా! ఇంక, ఆ కుర్చీలో కూర్చొంటే ఈ ఎంక్వైరీ త్వరగా ముగియడానికి మనము సహకరించాలి కదా? లేవండి!"

కరుణతో కృష్ణారెడ్డిగారు అతన్ని లేపి, కుర్చీలో కూర్చోబెట్టారు. ఎంక్వైరీ ఆఫీసరు వైపు చూసి "ఇప్పుడు నా ట్రిక్కు అర్థమైందా?" అని అర్థం స్ఫురించేలా చిరునవ్వు నవ్వాడు.

ఆ తర్వాత ఆ డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీ ఒక "మెంటల్" ఎంక్వైరీగా కాకుండా ఒక మామూలు ఎంక్వైరీగా పురోగమించింది.

"తత్సత్"


తెలుగు నవలా ప్రపంచంలో అద్భుతం!

చేయి తిరిగిన ఇద్దరు రచయితల కాంబినేషన్‌లో సీరియల్



ప్రేమ నవలా సామ్రాజ్యానికి మహారాణి

యద్దనపూడి సులోచనారాణి



యూనీక్ రైటర్

యండమూరి వీరేంద్రనాథ్

కలిసికట్టుగా అందిస్తున్న

తాజా సీరియల్

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక

ప్రేమ

వసంతకాలపు పచ్చదనంలో
'ప్రేమ' వెచ్చదనం
స్వంతం చేసు కోండి!!!

అతి త్వరలో ప్రారంభం

నేడే చందాదారులుగా చేరండి!